విశాలాంధ్ర గుంటూరు జిల్లా

చర్మకార భవన్ నిర్మాణ పనులు పరిశీలన

విశాలాంధ్ర-తాడేపల్లి : నగరపాలక సంస్థ పరిధి లోని తాడేపల్లిలో నిర్మాణం జరుగుతున్న డాక్టర్ బాబు జగజీవన్ రామ్ చర్మకార భవన్ నిర్మాణ పనులను గురువారం అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆర్కే పరిశీలించారు. నవంబర్ 15 నాటికి పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవం చేసుకోవడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఎంపీడీవో రాంప్రసన్న, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్ పాల్గొన్నారు.

తోపుడు బండ్లు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో గురువారం తాడేపల్లి టీడీపీ కార్యాలయం ఎదుట పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో 9వ వార్డుకి చెందిన తోకల ఎస్తేర్ రాణి, తొలిసూరి శివకుమారి, 5వ వార్డుకి చెందిన చంద్రమ్మకు 3 తోపుడు బండ్లు అందజేశారు. టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, 9వ వార్డు అధ్యక్షులు బి.కుమార్, సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య, కొయ్య గోర మల్లేశ్వరరావు, మంగళగిరి నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, మంగళగిరి నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి పోటాబత్తిని శ్రీనివాసరావు, పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కంచర్ల శివప్రసాద్, పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోడూరు నాగరాజు పాల్గొన్నారు.

ఉచితంగా మందులు, కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : పట్టణంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నవోదయ కాలనీ సచివాలయంనకు సంబంధించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్ రాజు పాల్గొని ముందుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వైద్యం నిమిత్తం వచ్చిన రోగులకు ఉచితంగా మందులు, కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎంసీ డిప్యూటీ కమిషనర్లు బిక్కిరెడ్డి శివారెడ్డి, శ్రీనివాసరావు, వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఆరోగ్య మిత్ర సూర్యనారాయణ, తాడేపల్లి పట్టణ ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, బాలసాని అనిల్, బత్తుల దాసు, సంకురు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌కు చార్జీలు మినహాయించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఎకో పార్కులో వాకింగ్ చేసుకునేందుకు అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఫీజులను వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు మినహాయించాలని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఆర్కే గురువారం ఉదయం ఎకో పార్కును సందర్శించిన సందర్భంగా వారు ఎమ్మెల్యేను కలిశారు. ఉదయం 8 గంటల తర్వాత యథావిధిగా చార్జీలు వసూలు చేసే నిబంధన అమలు చేయాలని ట్రెక్కింగ్‌కు వచ్చే వారి నుంచి ఛార్జీలు వసూలు చేయవచ్చునని అయితే ఎనిమిది గంటల లోపు వాకింగ్ చేసే వారికి చార్జీలు మినహాయించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. అటవీ శాఖ అధికారులతో మాట్లాడి సానుకూలంగా అందరికీ అనుకూలమైన ప్రకటన వచ్చేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

చిరువ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణంలోని 10 మంది చిరు వ్యాపారులకు టిఫిన్, తోపుడు బండ్లు పంపిణీ చేశారు. గురువారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని మెయిన్ బజార్, గాంధీచౌక్ వద్ద స్థానిక నాయకులు బండ్లను లబ్ధిదారులకు అందజేశారు. తంగళ్ళపల్లి మాధవిలత, షేక్ నాగూర్ బాషా, మద్దాల సామ్రాజ్యం, గోలి అనంతలక్ష్మిలకు టిఫిన్ బండ్లు అందించగా షేక్ అమీరుల్లా గఫార్, కుక్కల రాజేశ్వరి, షేక్ జలీల్ మెహ్మద్, బుర్రవల్లి సాంబయ్య, దండగిరి దుర్గాభవాని, దూదేకుల మౌలాలిలకు తోపుడు బండ్లు అందజేశారు. వీరంతా నారా లోకేష్‌కు అర్జీల రూపంలో తమకు బండ్లు అందించాలని విన్నవించుకోగా వెంటనే స్పందించిన ఆయన స్థానిక నాయకుల చేతులమీదుగా బండ్లు అందజేయించారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు మాట్లాడుతూ నారా లోకేష్ బాధలో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు ఆగకుండా అమలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో పేద, బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర పద్మశాలి సాధికార సమితి సభ్యులు ఊట్ల శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముఖచిత్రంతో పోస్టల్ స్టాంప్

విశాలాంధ్ర-మంగళగిరి : ఎమ్మెల్యే ముఖచిత్రంతో పోస్టల్ స్టాంప్‌ను పోస్టాఫీస్ సిబ్బంది ముద్రించారు. మంగళగిరి నగరం హెడ్ పోస్టాఫీసు రోడ్డులోని డ్రైనేజీ సమస్య వలన పోస్టాఫీస్‌కు వచ్చే ప్రజలు, సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను తపాలా అధికారి బి.శ్రీనివాసరావు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకువెళ్ళారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి కల్వర్టును నిర్మింపజేశారు. అందువలన గురువారం సిబ్బంది ఎమ్మెల్యే ముఖచిత్రంతో పోస్టల్ స్టాంప్‌ను ముద్రించి ఎమ్మెల్యేకు అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

పీడిత తాడిత ప్రజలకు అండగా నిలిచిన వల్లూరు గంగాధరరావు

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల

విశాలాంధ్ర-పెదకాకాని : కామ్రేడ్ వల్లూరు గంగాధరరావు పెదకాకాని గ్రామంలో పీడిత తాడిత ప్రజలకు అండగా నిలబడ్డారని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో గురువారం ఆయన 17వ వర్ధంతి జరిగింది. పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జంగాల మాట్లాడుతూ గంగాధరరావు ఆలిండియా రేడియోలో పనిచేస్తూ ఆనాటి సీపీఐ పిలు పులో భాగంగా, చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం స్వీకరించారన్నారు. అనేక పర్యాయాలు పెదకాకాని పంచాయతీ ప్రెసిడెంట్‌గా పని చేసి బావులు తవ్వించటం, రోడ్లు వేయించడం లాంటి అభివృద్ధి పనులు చేయించారని గుర్తుచేశారు. తరువాత తరం వారిని రెండు దశాబ్దాల పాటు పంచాయతీ ప్రెసిడెంట్లు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లుగా గెలిపించి ఆనాటి గ్రామంలో ఉన్న రెండు గ్లాసుల సిద్ధాంతాన్ని నిర్మూలించి సీపీఐ సత్తాసాటిన మహాఘనుడు గంగాధరరావు అన్నారు. ఆ తర్వాత గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శిగా, హేమలత స్పిన్నింగ్ మిల్లుకు యూనియన్ కార్యదర్శిగా 50ఏళ్ల పాటు ఎటువంటి వడిదుడుకులు లేకుండా ఎనలేని సేవలందించి కార్మికుల మన్ననలు పొందారన్నారు. ట్రేడ్ యూనియన్ కార్యదర్శిగా రాష్ట్రంలోని స్పిన్నింగ్ మిల్లులలో ఎక్కడ అగ్రిమెంటు జరగాలన్న గంగాధరరావు ప్రమేయంతో మాత్రమే జరిగేవన్నారు. అంతేకాకుండా జిల్లావ్యాప్తంగా రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి రైతాంగానికి ఎనలేని సేవలు అందించారన్నారు. గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి పాటుపడి కార్మిక కర్షకులకు అండగా నిలచిన వల్లూరు ఆశయ సాధన కోసం మనమందరం పాటుపడి సీపీఐ ఖ్యాతిని పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని గ్రామ సీపీఐ కార్యదర్శి పాటిబండ్ల డేవిడ్‌రాజు, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, గుంటూరు కళాపరిషత్ నాయకులు పూర్ణ, గుంటూరు జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి మేడా హనుమంతరావు, రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, నూతలపాటి చిన్న, ప్రజానాట్యమండలి పున్నయ్య, మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి, వెనిగండ్ల సీపీఐ కార్యదర్శి బుల్లా బాబురావు, నంబూరు సీపీఐ కార్యదర్శి నాగిరెడ్డి, దర్శి లింగారావు, బి.శరత్ బాబు, కోట్లు సత్యనారాయణ, బొట్టు శ్రీనివాసరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, మరియదాసు, గోపి, సుబ్బారావు, ఆర్.మోజెస్, బాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 8,513 మంది చేదోడు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జగనన్న చేదోడు కార్యక్రమం క్రింద నాల్గవ విడతలో జిల్లాలోని 8,513 మంది లబ్ధిదారులకు రూ.8 కోట్ల 51 లక్షల 30 వేలు వారి ఖాతాలకు జమ చేశారని కలె క్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురు వారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి రూ.325.02 కోట్ల ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసే జగనన్న చేదోడు కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని గుంటూరు కలక్టరేట్‌లోని వీసీ హాల్ నుంచి కలెక్టర్‌తోపాటు ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ రావు, డిప్యూటీ మేయర్ సజీల తదితరులు పాల్గొని వీక్షించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కును అందిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన సహాయాన్ని వారి వృత్తిపరమైన పని ముట్లను మెరుగుపరచుకోవడం, ఇతర అవసరాలకు వినియోగించుకొని ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి పాల్గొన్నారు.

వైసీపీ పాలనకు త్వరలోనే చరమగీతం : కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనకు త్వరలోనే ప్రజలు చరమగీతం పాడనున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) తెలిపారు. గురు వారం స్థానిక 29వ డివిజన్ నల్లపాడు రోడ్డు మిర్చియార్డు ఎదురు భవానిపురం కాలనీలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ కేసులను వివరిస్తూ 'బాబుతో-నేను' కరపత్రాల పంపిణీ, బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు షేక్ మహబూబ్ సుభానిలి నేతృత్వంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కోవెల మూడి మాట్లాడుతూ బాబుకు లభిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకే.. సర్కారు రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. త్వరలో భారీ మూల్యం చెల్లిం చుకోక తప్పదన్నారు. టీడీపీ నాయకులు కనకాచారి, డాక్టర్ నిమ్మల శేషయ్య, అడక శ్రీని వాస్, షేక్ మహబూబ్ సుభాని, షేక్ సైదా, రఫీ, షరీఫ్, పఠాన్ రియాజ్ పాల్గొన్నారు.

రాజమండ్రికి పాస్‌పోర్టు, వీసా కావాలా!

విశాలాంధ్ర-గుంటూరు : మన రాష్ట్రంలోని రాజమండ్రికి వెళ్ళాలంటే పాస్‌పోర్టు, వీసా కావాలా అంటూ టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో కూడా ఈ పరిస్థితి లేదని విమర్శించారు. స్థానిక అర్బన్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు విషయంలో చట్టం, న్యాయం, నిబంధనలు పాటించట్లేదని, చివరకు చంద్రబాబు హెల్త్ బులిటెన్ కోసం కూడా కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. చంద్రబాబుకు న్యాయ సహాయం కూడా అందకుండా మరో కుట్రకు దిగారన్నారు. ఎవరి కళ్లల్లో ఆనందం కోసం చంద్రబాబు లీగల్ ములాఖత్‌ల్లో కోతలు పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. భువనేశ్వరికు సంఘీభావం తెలపడానికి వచ్చే వారిపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. భువనేశ్వరికు తెలుగు ప్రజలంతా అండగా ఉన్నారని చెప్పారు. నాలుగు రోజులు ఆలస్యం కావచ్చు గానీ, న్యాయం తప్పకుండా గెలుస్తుందని, కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని అన్నారు.

రోడ్ మమ్మతులకు ఎంపీపీ నిధులు మంజూరు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలో అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తున్న ఎంపీపీ సేవలను పొనుగుపాడు గ్రామ ప్రజలు కొనియాడారు. గ్రామంలో గుంటూరు-కర్నూల్ రహదారి నుంచి పొనుగుపాడు గ్రామానికి వెళ్ళే రహదారి గుంతలమయం కావడంతో గ్రామ ప్రజలు రోడ్ సమస్యను ఎంపిపి షేక్.షహెలా నర్గీస్ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామ ప్రజల కోరిక మేరకు ఎంపిపి గురువారం వైకాపా నాయకులు, ప్రజలతో కలిసి రోడ్ దుస్థితిని పరిశీలించి రోడ్‌కు మరమ్మత్తులు చేయించేందుకు ఎంపిపి నిధుల నుంచి రు.3లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు ఎంపిపి తెలియజేశారు. ఎంపిపిని గ్రామ ప్రజలు, నాయకులు అభినందించారు. ఎంపిటిసిలు లక్ష్మయ్య, కాశీం షహీద్, జెసియస్ మండల కన్వీనర్ పెరికల మరియబాబు, షేక్. సలీమ్, షేక్. సుభానీ, చంద్రయ్య, వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పాలసీదార్లకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆరోగ్య భీమాపై పాలసీదారులకు సంస్థలు సరైన అవగాహన కల్పించాలని, క్లైమ్‌లను సత్వరం పరిష్కరించి పాలసీదారుల్లో భరోసా నింపాలని బీమా పాలసీదార్ల సంఘం కార్యదర్శి సీహెచ్.ప్రసాద్ కోరారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'భీమా సంస్థల షరతులు-తిరస్కరణకు గురవుతున్న దరఖాస్తులు'అనే అంశంపై సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో వ్యాధులు తీవ్రతరం కావటం వలన చికిత్స వ్యయం భారీగా ఉండటంతో ఆరోగ్య భీమా తీసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతుందన్నారు. నగదు రహిత చికిత్స సదుపాయం వల్ల ఆరోగ్య బీమా పాలసీలకు గిరాకీ పెరిగిందని, అయితే పాలసీ ఉందన్న నమ్మకంతో ఆసుపత్రుల్లో చేరిన వారు వారి దరఖాస్తులు తిరస్కరణకు గురికావటంతో ఇబ్బందులు పడుతున్న సంఘటనలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం వెంకటరత్నం మాట్లాడుతూ ఆరోగ్య భీమా తీసుకునేటప్పుడే పాలసీదారులు సరైన జాగ్రత్తలను పాటించటం శ్రేయస్కరం అన్నారు. క్లైమ్ పరిష్కారాలు అధికంగా ఉండి విస్తృత ఆసుపత్రుల నెట్‌వర్క్ కలిగి ఉన్న ఆరోగ్య భీమా సంస్థలనే పాలసీదారులు ఎంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొండా శివరామిరెడ్డి, భవన్నారాయణ, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : భారతదేశంలో పుట్టిన ప్రప్రథమ కార్మిక సంఘం ఏఐటీయూసీ అని గుంటూరు జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు అన్నారు. మంగళగిరి వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ నందం బ్రహ్మేశ్వరరావు అధ్యక్షత వహించారు. మేడా హనుమంతరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక సంఘం ఏఐటీయూసీ అని కార్మికుల పక్షాన ఏ సమస్యలు ఉన్న పోరాటాలకు ముందుండే సంఘమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంఘాలను కుదేలు చేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్‌లను ఎత్తివేయాలని కార్మికులకు రక్షణ చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవం అక్టోబర్ 31వ తేదిన అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని వాడవాడలా ఘనంగా నిర్వహించాలని పిలుపుని చ్చారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మంగళగిరి కార్యదర్శి గండికోట దుర్గారావు, సంఘ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

డాక్టర్ సాయి కిరణ్‌కు అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి మానసిక వైద్య విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పసుపుల సాయి కిరణ్‌కు 'డాక్టర్ రఘురామ రెడ్డి ఉత్తమ రీసెర్చ్'అవార్డు లభించడంపై సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అభినందనలు తెలియజేశారు. 'చిన్న పిల్లల్లో మానసిక సమస్యలు' అనే అంశంపై పరిశోధనకు ఇటీవల గుంటూరులో జరిగిన దక్షిణ భారత మానసిక సదస్సులో ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో చిన్న పిల్లలో మానసిక సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని త్వరగా గుర్తించి వైద్యం చేయడం వలన ఎంతో మేలు జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం వారు మానసిక ధైర్యం కోల్పోయి వత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆనాథలు, హాస్టల్‌లో ఉండే వారు..కుటుంబలకు దూరంగా ఉంటున్న వారు ఎక్కువగా మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అలాంటి వారికి సరైన వైద్యం అందించి విముక్తి కలిగించాలని ఆయన సూచించారు. మానసిక వైద్య విభాగం విభాగాధిపతి డాక్టర్ నీలి ఉమాజ్యోతికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నిమిషా పాల్గొన్నారు.

శ్రీ రాజరాజేశ్వరి దేవీ అలంకారంలో అమ్మవారు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక గుంటూరు ఆర్. అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తుల కోలాహలం నడుమ వైభవంగా జరుగుతున్నాయి. ఈ మేరకు 5వ రోజు అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మ వారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు టీఎల్వీ వీరాంజనేయులు, నేరెళ్ల వెంకట హరిప్రసాదరావు పేర్కొన్నారు.

అమ్మవారికి వెండి ఆభరణాల బహూకరణ

విశాలాంధ్ర-తాడేపల్లి : కుంచనపల్లిలో వేంచేసి యున్న శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో అన్నపూర్ణ అమ్మ వారికి, సుమారు రూ.60 వేల విలువచేసే, వెండి కిరీటం, రెండు కర్ణ బేరీలు, చటారి, వెండి పళ్ళెమును గ్రామానికి చెందిన సీపీఎం గ్రామ కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు, రమాదేవి దంపతులు గురువారం ఆలయ ఈవో పి.అచ్చిరెడ్డి చేతుల మీదుగా ఆలయ పూజారికి అందజేశారు. అనంతరం దంపతులను ఈవో అచ్చిరెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ ఆంజనేయులు, కాట్రగడ్డ పూర్ణయ్య, కాజా పెద్ద వెంకటేశ్వరరావు, కాజా కాశీ రాంబాబు, చాగంటి సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : హిందూపురంలో మీరు తక్కువ కులంవారని, గుడిలో పూజలు చేయడానికి వీలులేదని అడ్డగించి రజకులుపై దాడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని రజకులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ప్రతి సామాజిక వర్గానికి భద్రత కల్పించాలని కోరారు. తెదేపా సర్పంచ్ మంజునాథ్ తన అనుచరులతో రజకులుపై దాడి చేయటం దుర్మార్గపు చర్య అని, తక్షణమే ఆ సర్పంచ్‌ను..అనుచరులను అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సహకార సంఘం పరపతి పెంపునకు కృషి చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో గురువారం సంఘం పరిధిలోని తొమ్మిది గ్రామాలకు చెందిన 24 మంది రైతులకు రెండు కోట్ల ఐదు లక్షల రూపాయల రుణాలను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు హాజరై రైతులకు రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ఆర్కే మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక సహకార సంఘం తొలి విడత రైతులకు రెండు కోట్ల రూపాయలు రుణాలు పంపిణీ చేసిందని, రెండో విడతగా రెండు కోట్ల ఐదు లక్షల రూపాయలు రుణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులు రుణాలను పంట పండిన తర్వాత తిరిగి చెల్లిస్తే తర్వాత పంటకు ఎక్కువ రుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. రుణాలను సంపూర్ణంగా వినియోగించుకొని రైతులు అభివృద్ధి చెందుతూ సహకార సంఘం పరపతిని కూడా పెంచడానికి కృషి చేయాలన్నారు. రైతులకు అండగా ఉంటున్న చైర్మన్, పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ ఆర్ల బ్రహ్మయ్య, సభ్యులు సుంకర సుబ్బారావు, కర్రి మరియదాసు, మంగళగిరి జీడీసీసీ బ్యాంక్ మేనేజర్ చినఖాసిం, సొసైటీ కార్యదర్శి రాయల్ రమేష్, వైసీపీ నాయకులు మునగాల మల్లేశ్వరరావు, ఆకురాతి రాజేష్, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, ఎండీ ఫిరోజ్, కడం రాంబాబు, బేతపూడి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-పెదనందిపాడు : విద్యార్థులు దసరా సెలవుల్లో గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్టీయూ గుంటూరు జిల్లా పూర్వ అధ్యక్షులు గేరా మోహనరావు అన్నారు. గ్రంథాలయ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయ పుస్తక పఠనం వలన విషయ పరిజ్ఞానం పెరుగుతుందని, విద్యార్థులందరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, గ్రంథాలయ పుస్తక పఠనం వలన మేధస్సు పెరుగుతుందని, ప్రపంచ జ్ఞానం కలుగుతుందని అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14వ తేదీ నుంచి 24వ తేదీ వరకు దసరా సెలవుల్లో ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు గ్రంథాలయ నిర్వహకురాలు పి.సుభాషిణి తెలియజేశారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలగాని మంజుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాబుకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: భావితరాల భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ ఆస్తి నారా చంద్రబాబు నాయుడు అని ఆయనకు జరుగుతున్న అన్యాయాన్ని యావత్ పౌర సమాజం ఖండించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడికి మద్దతుగా సంఘీభావం తెలియజేస్తూ నూతన వధూవరులైన జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి బొక్కా లక్ష్మణ్, ప్రభావతి దంపతుల పెళ్లి సందర్భంగా పేరేచర్లలో గల సుభాష్ చంద్రబోస్ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ప్రార్థనలు అనంతరం చంద్రబాబు నాయుడికి టీడీపీ నాయకులు వర్ల రామయ్య, శ్రావణ్ కుమార్, సాయికృష్ణతో పాటు తెలుగు యువత మద్దతుగా పెద్దఎత్తున పలకలు ప్లకార్డులతో మద్దతు తెలియజేసారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ ఘని, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ రిజ్వానా, జానీ బేగం, కోడూరి అఖిల్, శివన్నారాయణ, తలశిల ప్రసన్న, సింగు గోపి కృష్ణ, షేక్ షకూర్, నియోజకవర్గ టిడిపి నేతలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

గొట్టిపాటి సత్యనారాయణకు పీహెచ్‌డీ

విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆడిట్ విభాగానికి చెందిన ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆడిట్ పార్టీ సీనియర్ ఆడిటర్ గొట్టిపాటి సత్యనారాయణ విద్యవిభాగంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. ప్రభుత్వ ఉద్యోగానికి ముందు సత్యనారాయణ గుంటూరులోని ఆర్వీఆర్ డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి 'వృత్తిపరమైన నిబద్ధత, సర్వీసులో ఉన్న అధ్యాపకుల ఉద్యోగ ప్రమేయానికి సంబంధించి బోధనా సామర్థ్యాలు' అనే శీర్షికతో ఆయన చేసిన థీసిస్‌ను గుంటూరులోని ఏఎల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్తేర్ సునీల పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏఎల్ బీఎడ్ కళాశాల ఆవరణలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్తేర్ సునీల సత్యనారాయణను సన్మానించారు. టీచింగ్, నాన్ టీచింగ్ సభ్యులు పాల్గొని సత్యనారాయణను అభినందించారు. ప్రతిఒక్కరికీ గొట్టిపాటి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు.

గ్రావెల్ టోకెన్లను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణ పనులు వేగవంతానికి గ్రావెల్ కోసం జారీ చేస్తున్న టోకెన్లను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో జిఎంసి ఇంజినీరింగ్, హౌసింగ్, మైనింగ్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎమినిటి కార్యదర్శులతో జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత లే అవుట్స్ వారిగా ఇళ్ళ నిర్మాణం ఏ మేరకు పూర్తి అయింది, గ్రౌండ్ లెవల్ ఎన్ని ఉన్నది, మౌలిక వసతులు, బిల్స్ చెల్లింపు, ఇసుక, సిమెంట్, ఇనుము లభ్యత తదితర అంశాలను అధికారులను, ఏమినిటి కార్యదర్శులను అడిగి మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణపనులు వేగంగా జరిగేందుకు ఇప్పటివరకు గ్రావెల్ సమస్యగా ఉందని, జిల్లా కలెక్టర్ చొరవతో గ్రావెల్ కొరత లేకుండా లే అవుట్స్‌కు టోకెన్స్ ద్వారా సరఫరా జరుగుతుందన్నారు. గ్రావెల్ టోకెన్స్ హౌసింగ్ ఏ.ఈ.ల ద్వారా లే అవుట్స్‌లో ఇళ్ళ నిర్మాణ కాంట్రాక్ట్ పొందిన కాంట్రాక్టర్లకు ఇళ్ళ సంఖ్యకు అనుగుణంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్, ఇసుక, సిమెంట్, ఇనుము సమస్యల పరిష్కారానికి అధి కారుల ప్రభుత్వం వైపు నుండి సంపూర్ణ చర్యలు తీసుకుంటున్నందున నిర్మాణ పనుల కాంట్రాక్ట్ పొందిన కాంట్రాక్టర్లు అవసరమైన కార్మికులను సిద్ధం చేసుకొని పనులు వేగవంతం చేయాలన్నారు. ఆర్.డి.ఓ. ప్రభాకర రెడ్డి, మైనింగ్ డి.డి. సుబ్రమణ్యేశ్వరరావు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

A.S.No.231/2015

బిట్వీన్:

యస్.సత్యనారాయణ - అప్పీలెంటు

మరియు

షేక్ రసూల్ - రెస్పాండెంట్

టు,

షేక్ రసూల్, తండ్రి రహీమ్, పెద్ద మసీద్ వీది, లాలా పేట, గుంటూరు.

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంట్ అయిన మీకు పై కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టన్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:30-10-2023కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:30-10-2023

కె.శివరామ ప్రసాద్,
అప్పీలెంట్ తరపు అడ్వకేట్, గుంటూరు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటులు గుంటూరు సిటి, ఏటుకూరు, డోరు నెం.2-41రు కాపురస్తులు సుంకర బాబురావు గారి కుమారుడు, కుమార్తె 1)సుంకర దానారావు, 2) సుంకర భాను సుధ గార్ల సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది.ది.23-09-2011న శ్రీ గుంటూరు జిల్లా రిజిష్ట్రారు వారి కార్యాలయంలో ద.నెం.11378/2011రుగా రిజిష్టరు కాబడిన పార్టీషన్ దస్తావేజు దాఖలా బి-షెడ్యూలు ఆస్తి అనగా గుంటూరు సిటి, ఏటుకూరు డి.నెం.22 నందలి 645 చదరపు గజములు గుంటూరు సిటి, ఏటుకూరు కాపురస్తులు నిశ్శంకర రావు పోతురాజు గారి కుమారుడైన నిశ్శంకరరావు మార్కండేయులు గారికి సంక్రమించినది. సదరు 645 చదరపు గజముల స్థలములో నాక్లయింటు ఇద్దరూ చెరి 150 చదరపు గజములు చొప్పున (మొత్తం 300 చదరపు గజములు) వేర్వేరుగా కొనుగోలు చేయుటకు సిద్ధపడి ఇప్పటికే సదరు నిశ్శంకరరావు మార్కండేయులు గారికి కొంత నగదు బయానా కూడా ఇచ్చియున్నారు.త్వరలో సదరాస్తిని నా క్లయింటులు తమ తమ పేర్ల మీదకు వేర్వేరుగా క్రయ దస్తావేజులు వ్రాయించుకుని, రిజిష్టరు జరిపించుకోనున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న ఆస్తి విషయమై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటులకు గానీ ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 10 రోజులలోగా తెలియజేయగలరు.

డి. నారాయణమూర్తి, బి.ఎ., ఎల్.ఎల్.ఎం, అడ్వకేట్, ఏటి అగ్రహారం, గుంటూరు, సెల్: 9849311140

దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, శలపాడు గ్రామం, డోరు నెం.15-811రు కాపురస్తులు దాసరి శివరామయ్య గారి భార్య దాసరి కృష్ణ కుమారి (సెల్: 79951 84325) అను నేను నా పేరిటకు ది.05-01-2000న ప్రత్తిపాడు ఎస్ఆర్ఓ. నందు రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.777/2000 ఒరిజినల్‌ను ది.05-10-2023న వట్టిచెరుకూరు మండల పరిధిలోని చమళ్లమూడి గ్రామంలో పొలము అమ్మకము నిమిత్తం వెళ్లినప్పుడు పోయినది. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, బ్రాడీపేట 6/21వ లైను, డోరు నెం.28-11-456రు కాపురస్తులు పుచ్చకాయల దుర్గా ప్రసాద్ గారి కుమారుడు పుచ్చకాయల పూర్ణ సాయి చంద్ర (సెల్: 77023 62637) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. U 8918771ను తీసుకుని ది.04-10-2023న గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసునకు పనిమీద వచ్చినప్పుడు సదరు పాస్‌పోర్ట్ గల కవరు పోయినది. ఎవరికైనా సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ

బహిరంగ వేలము నోటీసు

ఆర్.ఓ.సి.నెం.504/2023/ఇ1 తేది: 18-10-2023

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థనకు సంబంధించి నిరుపయోగంగా పనికిరాని మెటీరియల్స్‌ను అనగా పాత ఇనుము సామానులు మరియు ఇతర పనికిరాని సామానులకు ది.25.10.2023వ తేదీన ఉదయం గం.11-00లకు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ నందు కమీషనరు గారిచే లేదా వారి అనుమతి పొందిన అధికారి గారిచే గానీ బహిరంగ వేలము నిర్వహించబడును.

షరతులు:

1) ధరావత్తు రూ.1,00,000/-లు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమీషనరు, వారి పేరున డి.డి తీసి దాఖలు పర్చవలెను.
2) ది.25.10.2023 లోపు ధరావత్తు డి.డిని నగరపాలక సంస్థ కార్యాలయమునకు దాఖలు పర్చిన వారు మాత్రమే పాటలో పాల్గొనుటకు అర్హులు.
3) వేలము నందు పాల్గొనువారు ధరావత్తుతో పాటుగా జి.యస్.టి. రిజిస్ట్రేషన్ నెంబరు, పాన్ నెంబర్ వివరములు దాఖలు పరచిన వారు మాత్రమే అర్హులు.
4) హెచ్చు పాట కౌన్సిల్ అనుమతికి లోబడి అనుమతించబడును.
5) పాట మొత్తము సొమ్మును చెల్లించిన తర్వాత మాత్రమే మెటీరియల్స్ అప్పగించబడును.
6) మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమీషనరు గారికి వేలం పాటను వాయిదా వేయుటకుగాని, పాటను రద్దుపరచి తిరిగి వేలం పాటను నిర్వహించుటకు పూర్తి అధికారము కలదు.
7) వేలము వేయబడు మెటీరియల్స్‌ను ముందుగా పరిశీలించుకోవలయును.

కమీషనరు,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పట్టణంలోని పురుషోత్తమ పట్నం ఎస్‌పీటీఆర్‌కేఎం హైస్కూల్ ప్రాంగణంలో గురువారం ఆ పాఠశాలలో చదివిన 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఒకరినొకరు కలుసుకుని ఆత్మీయత పంచుకున్నారు. అలనాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఇందులో భాగంగా అప్పటి ఉపాధ్యాయులు చుక్కా విన్సెంట్ పాల్, మోజెస్, ఆనందరావు, వెంకటేశ్వరరావు మాస్టర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎంచుకున్న రంగంలో అద్భుతాలు సృష్టించి సమాజానికి ఉపయోగపడాలన్నారు. మీ కీర్తి ప్రతిష్టలు మీకు మాత్రమే కాకుండా మీరు చదివిన పాఠశాలకు, విద్య నేర్పిన ఉపాధ్యాయులకు కూడా గుర్తింపు తెస్తాయన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులలో కొందరు మాట్లాడుతూ అప్పట్లో జరిగిన సంఘటనలు గుర్తుతెచ్చుకుని ఆనందించారు. ఈ కార్యక్రమంలో మాదుగుల హైస్కూల్ హెడ్ మాస్టర్ గోవిందు శ్రీనివాసరావుతో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : తాగునీటి చెరువులను నాగార్జున సాగర్ కుడి కాలువ ఎస్ఈ దర్సిగుంట వరలక్ష్మి, ఈఈ రేపూడి మల్లిఖార్జునరావు, డీఈఈ ముకిరి ఉమాశంకరు, ఏఈ బొంగు శ్రీనివాసరావులు గురువారం పరిశీలించారు. కేటాయించిన 5 టీఎంసీల నీటిని మూడు జిల్లాలలోని మంచినీటి చెరువులకు పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకి సూచనలు చేశారు. జనవరి వరకు ఈ సాగర్ జలాలను పొదుపుగా ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. కృష్ణా నదిలో నీటి లభ్యత తక్కువ ఉన్న దృష్ట్యా కృష్ణ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ ఆదేశాల మేరకు మరల జనవరిలో సాగర్ జలాలు నాగార్జునసాగర్ నుంచి ఇవ్వవచ్చని, అప్పటివరకు మంచినీటిని పొదుపుగా, ప్రణాళికా బద్ధంగా వాడుకోవాల్సిందిగా సూచించారు.

ధనలక్ష్మి అవతారంలో అడిగొప్పల అమ్మవారు

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని నిదానంపాడులో వేంచేసియున్న అడిగొప్పల శ్రీలక్ష్మీ అమ్మవారు ధనలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. దేవస్థానం కార్య నిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహాబాబు ఆధ్వర్యంలో అర్చకులు అమ్మ వారిని డబ్బులుతో అలంకరించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా ఈ మహోత్సవాలకు విచ్చేసి అమ్మవారి అలంకరణను కనులారా వీక్షించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పలువురు పుణ్య దంప తులు హోమంలో కుర్చొని అమ్మవారిని తరించుకున్నారు. అర్చకస్వాములు నేతృత్వంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.

విశేష పూజలందుకున్న లక్ష్మీదేవి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని కాశిపాడు, పెదకూరపాడు, పరస, ముసపురం, తమ్మవరం, లగడపాడు, 75 త్యాళ్లూరు గ్రామాలలో గురువారం అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో, అయోధ్య స్వామి ఆశ్రమంలో లక్ష్మీదేవిగా అన్నపూర్ణదేవికి వివిధ రూపాలలో విశేష పూజలు నిర్వహించారు. ఉభయదాతలుగా పుణ్యదంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో చండీ హోమాలు వేద పండితులచే నిర్వహించారు. దంపతులు పూజల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి శ్రీలలితా సహస్రనామ కుంకుమార్చన చేశారు. చక్ర పొంగలి, దద్దోజనం, మహాప్రసాదం, అన్నదానం పంపిణీ చేశారు.

ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

విశాలాంధ్ర-వినుకొండ: జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఆదేశాలతో పట్టణంలో ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని పట్టణ సీఐ సాంబ శివరావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక ప్రాంతాల్లో భారీగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలోరెండు కిలోమీటర్లకి ఒక చోట, ఈ స్పీడ్ కంట్రోల్ చేయడానికి అంటే ఈ త్రిపురాంతకం నుంచి గాని, నరసరావుపేట నుంచి గాని, కారంపూడి నుంచి గాని, ఈ స్పీడ్ కంట్రోల్ చేసే నేపథ్యంలో పట్టణంలో ఉన్నటువంటి డోనర్స్ సహాయంతో సపోర్ట్స్ చేయడం జరిగింది. అలాగే డ్రమ్ములు, టైర్స్‌కి రేడియం స్టిక్కర్స్ అంటించి, అందుగుల కొత్తపాలెం నుంచి ఇక్కడ వినుకొండ టౌన్ అవుట్ కట్స్అంటే బాలాజీ ఎస్టేట్ దాకా, ప్లేస్ చేయడం జరుగుతుందని చెప్పారు. అలానే డ్రంక్ అండ్ డ్రైవ్లో ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు సర్పంచ్‌గా బొబ్బా నాగిరెడ్డి

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ఆత్మకూరు నూతన సర్పంచ్‌గా బొబ్బా నాగిరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. గత ఎన్నికల సమయంలో చేసుకున్న ఒప్పందం మేరకు నాగెండ్ల అనురాధ సెలవులోకి వెళ్ళారు. గ్రామంలో గురువారం నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెలి వెంకటరామిరెడ్డి ముఖ్యఅతిధులుగా విచ్చేశారు. వెంకటరామిరెడ్డి సమక్షంలో పంచాయతీ కార్యదర్శి అంబారావు నాగిరెడ్డిచే నూతన సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పిన్నెలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఆయను సన్మానించి బుద్ధుని విగ్రహాన్ని నూతన సర్పంచ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద, ఎంపీటీసీ యలకపాటి నాగేశ్వరరావు, ఎంపీడీఓ కె.సమతావాణి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, కశిరెడ్డి శాంతిరెడ్డి, యర్రబోతుల శ్రీనివాసరావు, ధర్మవరం సర్పంచ్ లక్ష్మీ వెంకటరెడ్డి, వ్యవసాయాధికారి వై.అమీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వల్ప భూకంపం

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని కారుమంచి గ్రామంలో గురువారం ఉదయం 7 గంటల సమయంలో రెండు సెకెన్ల పాటు స్వల్పంగా భూమి కంపించినట్లు స్థానికులు తెలిపారు. దీని ప్రభావం మతుకుమల్లి, గుంటుపాలెం, వయ్యకల్లు గ్రామాలలో కూడా కొంతమేర కనిపించినట్లు తెలిపారు. గతంలో రెండుసార్లు భూకంపం వచ్చిందని, రెండవసారి మాత్రమే ఇళ్ళలో వస్తువులు క్రింద పడడం, మట్టి గోడలకు బీటలు రావడం లాంటి సంఘటనలు చోటుచేసుకొన్నాయని, ఈసారి అలాంటిదేమీ లేదని గ్రామస్థులు తెలిపారు.

కౌలు రైతులకు పావలా వడ్డీకే రుణాలు ఇవ్వాలి: రాము

విశాలాంధ్ర-వినుకొండ: కౌలు రైతులకు లక్ష అరవై వేల వరకు ఎటువంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము అన్నారు. పట్టణ ఎస్బీఐ (ఎ.డి.బి) బ్యాంకు ఎదుట గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది కౌలు రైతులకు ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో కౌలు భూములు సాగు చేయటం కష్టతరమైందన్నారు. ఇటీవల కాలంలో తమ సంఘం అనేక పోరాటాలు చేసి కౌలు రైతులకి గుర్తింపు కార్డులు ఇప్పించ్చిందని, అదేవిధంగా కౌలు రైతులకు ఎటువంటి కష్టాలు వచ్చినా ముందుండి పోరాడుతుందని అన్నారు. కౌలు గుర్తింపు కార్డు వల్ల రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరలకు అమ్ముకొనటానికి వీలుంటుందని, ఏదైనా విపత్తు సంభవిస్తే ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం కౌలు రైతులకూ వర్తిస్తుందని అన్నారు. గుర్తింపు కార్డు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, సబ్సిడీపై ఇచ్చే ఏ ఒక్క రాయితీ కూడా కౌలు రైతులకు అందట్లేదని ఇకనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి కౌలు రైతుల్ని గుర్తించి వారు సాగు చేసే భూములకు గుర్తింపు కార్డులు ఇప్పించాలని, వాటిపై బ్యాంక్ అధికారులు రుణాలు ఇవ్వాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం లక్షా అరవై వేల వరకు పావలా వడ్డీకే రుణాలు ఇవ్వాలని, గుర్తింపు కార్డు లేని రైతులకు సెల్ఫ్ డెకరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని అనేక డిమాండ్లతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వచ్చిందని రాము అన్నారు. అనంతరం ఎస్బీఐ బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మాకు సాధ్యమైనంత వరకు రైతులకు మేలు చేకూర్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు వెనిగళ్ళ బాలాజీ, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, మద్దికుంట అంకుల్, రామాంజనేయులు, తోట నరసింహారావు, సత్యానందరావు, కొప్పరపు మల్లికార్జునరావు, యు.కిరణ్ సురేష్, పొట్లూరి వెంకటేశ్వర్లు, సిహెచ్ నాగరాజు, మస్తాన్ నరేష్, ఆంజనేయులు, మహిళా రైతులు, నాయకులు లక్ష్మి, రమణ, అంకమ్మ, సువార్త కాశమ్మ, జ్యోతి, సుభాషిని, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నూర్ బాష సింహ గర్జన జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మాచర్ల: ఈనెల 29న గుంటూరులో జరగనున్న నూర్ భాషా దూదేకుల సింహ గర్జన మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ జానీ అన్నారు. నెహ్రూ నగర్ లోని నూర్ భాషా సంఘ కార్యాలయంలో గురువారం నూర్ భాషా దూదేకుల సింహ గర్జన గోడ ప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జానీ (మార్బుల్) మాట్లాడుతూ నూరు భాషాలు ఇప్పటివరకు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, హక్కుల కోసం, సామాజిక, ఆర్థిక, రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు సంఘస్తులంతా ఐక్యం కావాలన్నారు. జనాభా ధామాషా ప్రకారం ప్రభుత్వాలు దూదేకుల కు చట్టసభల్లో తగిన ప్రాధాన్యతను కల్పించాలని, ఏ రాజకీయ పార్టీ ఐతే తమ సంఘాన్ని గుర్తించి తమకు ప్రాధాన్యతనిస్తారో అటువంటి రాజకీయ పార్టీలకే సంఘస్తుల పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి నూర్ భాషా సంఘస్తులంతా భారీగా తరలివచ్చి సింహ గర్జన మహా సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు సైద్ మస్తాన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాదన్ బాయి, దుర్గి మండల అధ్యక్షుడు షేక్ సంషుద్దీన్, న్యూ స్టార్ నాసర్ వలి, పల్నాడు టివి జాని, షేక్ అబ్దుల్ షఫీ, రెంటచింతల మండల అధ్యక్షుడు చాంద్ బాషా, కిరణ్ టైలర్, సైదు హుస్సేన్, పవన్ టైలర్ సైదావలి, బడే సాహేబ్, సుభాని, రంజాన్, సాంబయ్య, షేక్ సైదా, షేక్ రహీం, మౌలాలి, ఖాశిం,వెల్దుర్తి మండల అధ్యక్షుడు శీను తదితరులు పాల్గొన్నారు.

898 కుటుంబాలను సందర్శించిన మంత్రి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : కట్టమూరు సచివాలయం పరిధిలో గత మూడేళ్లలో రూ.18.45 కోట్ల సంక్షేమాభివృద్ధి జరిగిందని, పారదర్శక సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గత మూడు రోజులుగా ఈ సచివాలయం పరిధిలో కట్టమూరు, గోరంట్ల గ్రామాలలో 898 కుటుంబాలను ఆయన సందర్శించారు. గోరంట్ల గ్రామంలో గడపగడపకు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా రూ.12.34 కోట్ల సంక్షేమ సాయం, అభివృద్ధి పనులకు రూ.6.15 కోట్లు మంజూరయ్యాయని వివరించారు. కార్యక్రమంలో పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వరరెడ్డి, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, ఏఎంసీ చైర్మన్ పెండెం బాబురావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ భాస్కర రెడ్డి, పక్కాల సూరిబాబు కట్టమూరు సర్పంచ్ సంధ్య, ఎంపీటీసీ గోపయ్య, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి నందిగం యలమంద తదితరులు పాల్గొన్నారు.

ప్రభుదాసు అరెస్టును ఖండించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ధూళిపాళ్ల గ్రామవాసి బొల మాల ప్రభుదాసు అక్రమ అరెస్టును టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు ఖండించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రెండు నెలల క్రితం ప్రభుదాసు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారని, దీనిని జీర్ణించుకోలేక ధూళిపాళ్ళ వైసీపీ నేత, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పలుమార్లు బెదిరించి మరలా వైసీపీలోకి రావాలని పదేపదే హెచ్చరిస్తున్నాడని తెలిపారు. ప్రభుదాసు భార్య అతని చిన్నమ్మకు చిన్న గొడవ జరిగిందని, ప్రభుదాసు చిన్నమ్మ జ్యోతి పురుషోత్తంను కలిసి ప్రభుదాసుతో వివాదం జరిగిందని, అతనిపై పోలీసు కేసు పెట్టాలని అడుగగా పార్టీ మారిన నెపంతో ప్రభుదాసుపైన కేసు పెట్టించటం జరిగిందన్నారు. జ్యోతి అను మహిళ ప్రభుదాసు స్వయానా చిన్నమ్మని ప్రభుదాసుపై కేసు బనాయించి రిమాండ్ చేయించారన్నారు. పూర్తిగా విచారణ జరిపి నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని, దీనిలోకి టీడీపీ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణని లాగటం దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుదాసు సతీమణి పోతుమాల తిరుపతమ్మ, తల్లి కరుణమ్మ, గుంటూరు ఆశీ ర్వాదం, బండారు నాగరాజు, ఏ.కుల రాజశేఖర్, అంకాల ప్రభుదాస్, బొక్క సంగీత రావు, శనగపూల వెంకయ్య, గొర్రెపాటి సుశీల, తురక మేరీ గ్రేసి, గుజ్జర్లపూడి సురేష్, ఎల్.రవి, సిహెచ్ గిబ్సన్, శ్యామ్తాలూరి కుమార్, చిట్టిచిలుక నరేష్, చింత పల్లి అజయ్, జయరావు, వై.యోహాన్, కె.రజనీకాంత్ పాల్గొన్నారు.

డాక్టర్ అనూషకి సత్కారం

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్‌కి కొత్తగా ఎంసీడీ మెడికల్ ఆఫీసర్‌గా వచ్చిన కుప్పలా అనూషకి హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన డాక్టర్ల అందరిని ఘనంగా ఆహ్వానించడం ఒక సాంప్రదాయంగా పెట్టుకున్నామని, అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్‌కు ఎక్కువ శాతం పేద ప్రజలు వస్తారని వారందరికీ సేవాభావంతో చికిత్స అందించాలని కోరారు. అదేవిధంగా హాస్పటల్ అభివృద్ధిలో జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్ల హాస్పిటల్ జిల్లాలోని మొదటి స్థానంలో ఉందని తెలియజేశారు. హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు మాట్లాడుతూ గవర్నమెంట్ హాస్పిటల్ ఎంతో అభివృద్ధి చెంది కార్పొరేట్ హాస్పటల్‌కి దీటుగా వైద్యం అందిస్తున్నామని తెలియజేశారు. దీనికి హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ప్రోత్సాహం ఎంతో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ శోభ రాణి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, మెడికల్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నూతన అభివృద్ధి కమిటీ నియామకం

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : ఏరియా హాస్పిటల్ నూతన అభివృద్ధి కమిటీ నియామకం జరిగింది. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మరోసారి అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా కొనసాగించారు. అదేవిధంగా నూతన కమిటీ సభ్యుడుగా షేక్ అల్ కరీంని నియమించడం జరిగింది. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి మరోసారి నియమించినందుకు శక్తివంచన లేకుండా హాస్పటల్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. అదేవిధంగా జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్ల ఈ గవర్నమెంట్ హాస్పిటల్ ఎంతో అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలియజేశారు. మరో కమిటీ డైరెక్టర్ అల్ కరీం మాట్లాడుతూ నన్ను కమిటీ సభ్యుడిగా నియమించినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. సూపరింటెండెంట్ లక్ష్మణరావు, ఆర్ఎంఓ శోభారాణి పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో శావల్యాపురం మండలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాల్‌రావు డిమాండ్ చేశారు. స్థానిక శ్రీరామ పబ్లిక్ స్కూల్ ఆవరణలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు మండల స్థాయి శిక్షణా శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ముందుగా హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ తగినంతగా వర్షాలు కురవకపోవడం వల్ల సాగర్ జలాలు విడుదల చేయకపోవడంతో మండలంలో వేలాది ఎకరాలు బీడు భూములుగా మారాయని, ఈ పరిస్థితుల్లో రైతులు సేద్యానికి దూరమై బ్రతుకుతెరువు లేక ఆందోళన చెందుతున్నారని, తక్షణమే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సూచించారు. వెంటనే కరువు మండలంగా ప్రకటించి రుణాలను పునరుద్ధరణ చేసి, రుణ సౌకర్యం కల్పించాలన్నారు. ఆరుతడి పంటల సాగు కోసం వ్యవసాయ అధికారులు ప్రణాళికలు రూపొందించి రాయితీ ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు కేవీఆర్ మోహన్ చంద్, ముండ్రు వెంకట్రావు, కనపర్తి వెంకటేశ్వర్లు, బోయపాటి వెంకట్రాయుడు, సూరాబత్తుని గోవిందు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

భువనేశ్వరికి జీవీ సంఘీభావం

విశాలాంధ్ర-వినుకొండ: టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరిని జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కలిసి సంఘీభావం తెలిపారు.

అక్రమ కేసులు హేయం

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్: సత్తెనపల్లి మండలం దూళిపాళ్ళ గ్రామానికి చెందిన బొలమాల ప్రభుదాస్‌పై పోలీసులు అక్రమ కేసు బనాయించడంపై తెలుగుదేశం పార్టీ లీగల్ సభ్యులు మండిపడ్డారు. ఈ అంశంపై అనుమోలు జయరాం, బత్తుల ఆదినారాయణ ఎస్సి కమిషన్‌చే దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేసారు. ప్రజల్ని ఇబ్బందులు పాలు చేయడం అప్రజాస్వామికం అన్నారు. పార్టీలు మారుతున్నారన్న అక్కసుతో తప్పుడు కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా పాలక పక్షం ధోరణి మార్చుకోవాలని పల్నాడు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య సూచించారు. గురువారం సత్తెనపల్లిలోని ఎన్టీఆర్ భవన్ ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయవాదులు దివ్వెల శ్రీని వాసరావు, ఉల్లం శేషగిరిరావు, బొక్క సంగీతరావు, గుంటూరు వసంతరావు తదితరులున్నారు.

సాగర్ కుడి కాల్వకు నీరు విడుదల చేయండి : కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి: రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి వెంటనే సాగర్ కుడి కాల్వకు నీటిని విడుదల చేయాలని మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యులు కన్నా లక్ష్మీ నారాయణ డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ, జనసేన, జైభీం, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సాగర్ కెనాల్స్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు రైతులు పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో ఎండి పోతున్నాయని తీవ్ర ఆవేదనకు గురవుతున్నారన్నారు. జిల్లాలో, రాష్ట్రంలో వర్షాభావ పరిస్తితులలో అనేక మండలాలు కరువుతో ఉన్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం వర్షాభావ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గం నాయకులు నరిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ వేసిన పంటలు ఎండిపోతున్నాయని పెట్టుబడులకు అప్పులు తెచ్చిన రైతులు ఆందోళన చెందుతున్నారని వారికి ప్రభుత్వం ఏకరాకు ఐదువేల చొప్పున పరిహారం అందించాలన్నారు. జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు మాట్లడుతూ మంత్రి అంబటి నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నా నియోజకవర్గంలో ఒక్క రైతుకి మేలు జరగలేదన్నారు. సాగర్ కాల్వకు నీటిని విడుదల చేయలేని మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాగర్ కాల్వల ఎక్జిక్యూటివ్ ఇంజనీర్‌కు అఖిలపక్ష బృందం మెమొరాండం అందచేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం, సీపీఐ, జనసేన, జైభీమ్, ప్రజాసంఘాల బాధ్యులు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా గల్లా శివ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల తెలుగు యువత అధ్యక్షుడు గల్లా శివ జన్మదిన వేడుకలు గురువారం పెదకూరపాడులో తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్, మాజీ ఎంపీపీ గల్లా బాబురావులు ముఖ్యఅతిథులుగా పాల్గొని శివకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

గ్రామాభివృద్ధికి కామ్రేడ్ అచ్చిరెడ్డి కృషి మరువలేనిది: సీపీఐ

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ వేముల అచ్చిరెడ్డి అని సీపీఐ మండల కార్యదర్శి కోమెరా వెంకట్రావు అన్నారు. గురువారం రామాపురంలో వేముల అచ్చిరెడ్డి 32వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ముందుగా సీపీఐ అరుణపతాకాన్ని సీనియర్ నాయకులు తెలనాకుల సత్యనారాయణ ఆవిష్కరించారు. అచ్చిరెడ్డి విగ్రహానికి సీపీఐ మండల కార్యదర్శి కోమెరా వెంకట్రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలనాకుల సత్యనారాయణ మాట్లాడుతూ రామాపురం గ్రామ అభివృద్ధి కోసం రైతుల పంట పొలాల నీటి కోసం దండివాగు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించేందుకు అమరజీవి కామ్రేడ్ అచ్చిరెడ్డి ఎంతో కృషి చేశారని, గ్రామంలో పాఠశాల నిర్మించి విద్యాభివృద్ధి కోసం పాటుపడిన ఘనత అచ్చిరెడ్డిదన్నారు. శ్రీనగర్ దుర్గా సిమెంట్ ఫ్యాక్టరీలో కార్మికుల హక్కుల కోసం స్థానికులకు ఉద్యోగాలు ఇప్పించేందుకు ఆయన చూపిన చొరవ మరువలేనిదన్నారు. నాటి ఎమ్మెల్యే మందపాటి నాగిరెడ్డితో కలిసి పేదలకు సాగుభూమి నివేశన స్థలాలు పంపిణీ చేసేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. రామాపురం సొసైటీ ప్రెసిడెంట్‌గా పనిచేసి రైతుల సమస్యల కోసం పోరాడారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వేముల వెంకటరెడ్డి, తమ్మిశెట్టి శ్రీరాములు, మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ వేముల వినోద్ రెడ్డి, ఆకూరి వెంకటరెడ్డి, తంగెళ్ళ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ఈపూరు : దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్యం వైసీపీ ప్రభుత్వం అందిస్తుందని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు సచివాలయ పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరై మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి వైద్య సదుపాయాలను అందుబాటులోకి తెచ్చారని, ఆ మహానేత తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రెండు అడుగులు ముందుకేసి ఆరోగ్యశ్రీ ద్వారా 3,256 చికిత్సలకు ఉచితంగా వైద్యం అందించేందుకు చొరవ తీసుకొని రూ.5 లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రతి గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు ఉచితంగా వైద్యం అందజేసి మందులను కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎటువంటి వైద్య సేవలు ప్రజలకు అందిస్తున్నారు, ఏ విధమైన వైద్య పరీక్షలు చేస్తున్నారో వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మందుల పంపిణీ పౌష్టికాహార స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధించి శాఖ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలి

విశాలాంధ్ర-ఈపూరు : బ్యాంకు ద్వారా ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు రామాలయం వీధిలో ఉన్న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకును ప్రధాన రహదారి కారంపూడి రోడ్డులోని నూతన భవనంలోకి మార్చారు. దీనిని చైతన్య గోదావరి బ్యాంక్ చైర్మన్ కామేశ్వరరావుతో కలిసి వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు చేతులు మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వకాలం నుంచి చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో ముందు ఉంటుందని, బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. బ్యాంకర్లకు, లబ్దిదారులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపడేలా సేవలు అందించా లన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేదలకు వ్యాపారస్తులకు తక్కువ వడ్డీకి రుణాలను అందించి వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో బ్యాంకు సేవలు తోడ్పడతాయని అన్నారు. ఈ బ్యాంక్ అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రతే లక్ష్యం

విశాలాంధ్ర-అమరావతి : ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని పెదకూరపాడు శాసన సభ్యులు నంబూరు శంకర రావు అన్నారు. అమరావతి మండలం దిడుగు గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. మొదట ఆరోగ్యశ్రీ ప్రదాత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం హెల్త్ క్యాంపులో జరుగుతున్న వైద్యపరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామం, ప్రతి ఇంటికి వెళ్లి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యలను గుర్తించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెదకూరపాడు నియోజకవర్గంలో సుమారు రూ.25 కోట్లతో ప్రభుత్వాస్పత్రులు ఆధునీకరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అవతారంలో చాముండికాదేవి

విశాలాంధ్ర-అమరావతి : అమరావతిలోని కొలువుతీరి ఉన్న శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం బాల చాముండికాదేవిని మహాలక్ష్మి అవతారంగా రూపకల్పన చేశారు. అమ్మవారిని భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పేకాట స్థావరంపై దాడి

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని వేల్పూరు గ్రామ సమీపంలో పేకాట స్థావరంపై ఎస్ఐ తాళ్ళూరి తిరుపతిరావు తన సిబ్బందితో కలసి గురువారం దాడులు నిర్వహించారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పేకాట స్థావరాన్ని నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించగా పదకొండు మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.5040లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ పదకొండు మందిని కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని ఎస్ఐ హెచ్చరించారు.

బాబు అరెస్టు జీర్ణించుకోలేక అభిమాని మృతి

విశాలాంధ్ర-శావల్యాపురం: చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక మనస్థాపంతో తీవ్ర ఆందోళనకు గురైన మండలంలోని కారుమంచి ఎస్సీకాలనీకి చెందిన చంద్రబాబు అభిమాని మల్లాపరపు తిరుపాలు(70) బుధవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. మొదటి నుండి చంద్రబాబుకు వీరాభిమానిగా ఉన్న తిరుపాలు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ విధించిన దగ్గర నుండి తీవ్ర ఆవేదనతో బాధపడుతూ అనారోగ్యం పాలయ్యాడని, బుధవారం చంద్రబాబు రిమాండ్‌ని పొడగించినట్లుగా వచ్చిన వార్తను విని తట్టుకోలేక ఆయన వెంటనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. తిరుపాలుకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తిరుపాలు మరణవార్త విన్న టీడీపీ నాయకులు యరమాసు కోటేశ్వరరావు, గోపాళం శివప్రసాద్, కోటా హరిబాబు, ముప్పా గిరిప్రసాద్, వరగాని కిషోర్ బాబు, మల్లాపరపు ఏసయ్య, పమిడి మల్లికార్జునరావు, షేక్ మహమ్మద్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ సభ్యులు స్వర్ణకుమారి బెల్లంకొండ మీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని ఆయన అన్నారు. నిధుల మంజూరు విషయంలో జాప్యం జరిగితే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే శంకర్రావుతో మాట్లాడి పరిష్కరిస్తానని అన్నారు. వైసీపీ ఎంపీపీ షేక్ బాషా, తహశీల్దార్ జియో ఉలాక్, ఎంపీడీవో నరసింహారావు, సూపరింటెండెంట్ నిర్మల కృష్ణ, సర్పంచులు బాజీ, కంకణాల శివాజీ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

సామాన్యుడి సొంతింటి కల సాకారం

- జగనన్న కాలనీలో గృహాలు ప్రారంభించిన మంత్రి, ఎంపీలు
- రూ.కోట్ల నిధులతో మౌలిక సదుపాయాల ఏర్పాటు

విశాలాంధ్ర - రేపల్లె : నవరత్నాలు-పేదలందరికి ఇళ్ళు పథకంలో భాగంగా సామాన్యుల సొంత ఇంటి కలలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాకారం చేశారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, గ్రామ పునర్నిర్మాణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని జగనన్న కాలనీలో నిర్మించిన 134 గృహాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో తను చూసిన, తన దృష్టికి వచ్చిన అట్టడుగు వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి మేలు చెయ్యాలనే సంకల్పంతో సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని వివరించారు. పట్టణ ప్రాంతంలో సొంత ఇల్లు లేని అనేకమంది పేదలు రోడ్డు మార్జిన్లలో, రైల్వే స్టేషన్ పరిసరాలలోనూ, కాలువ గట్ల పైన తాత్కాలిక గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు రూపాయి ఖర్చు లేకుండా కుల మతాలకు అతీతంగా నివేసనా స్థలాలను ఏర్పాటు చేశామని చెప్పారు. దేశంలోనే అవినీతికి తావు లేకుండా నిరుపేదల అర్హతలను ఆధారంగా నివేసిన స్థలాలు మంజూరు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. పట్టణంలో ఎస్టీ సామాజిక వర్గం పోరంబోకు స్థలాలలో ఏళ్ల తరబడి దుర్భర దారిత్యం అనుభవిస్తూ జీవించేవారని గుర్తు చేశారు. వర్షాకాలం వస్తే మోకాళ్ళ లోతు నీళ్లలో నివసిస్తూ కనీస మౌలిక సదుపాయాలు లేక కాలకృత్యాలు తీర్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కునే వారని తెలిపారు. ఎస్టీ వర్గాల వారందరికీ వేరువేరు చోట్ల నివేశిన స్థలాలు ఇస్తే వారిపై దౌర్జన్యాలు పెరుగుతాయనే ఆలోచనతో ఆయా సామాజిక వర్గాల అందరికీ ఒకే చోట స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. విఆర్వో సంస్థ సహకారంతో 134 ఇళ్ళను గేటెడ్ కమ్యూనిటీ తరహాలో 11 నెలల కాలంలో నిర్మించామన్నారు. ప్రస్తుతం ఒక్కొక్క ఇంటి లబ్ధిదారునికి జగనన్న పది లక్షల రూపాయల లబ్ధి చేకూర్చారని చెప్పారు. తాను రాజకీయ ప్రవేశం చేసినప్పటి నుండి అనేక సందర్భాలలో పేదలకు ఇల్లు నిర్మించాలని గుర్తుచేశారు. 2005 సునామి సందర్భంలో తీరప్రాంత గ్రామ ప్రజలకు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా 3200 గృహాలు నిర్మించామన్నారు. ప్రస్తుతం జగనన్న కాలనీలో సిసి రోడ్లు వేసేందుకు టెండర్ల ప్రక్రియ త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. మున్సిపల్ ట్యాప్ వాటర్ తో పాటు రూ.4 కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో అమృత్ స్కీం లో భాగంగా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామన్నారు. రేపల్లె నియోజకవర్గం లో మొత్తం 420 ఎకరాల భూమి సేకరించామని ఇంత పెద్ద స్థాయిలో భూసేకరణ చేసి పేదలకు నివేసనా స్థలాలు ఇచ్చామన్నారు. ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు కల్పించటమే ప్రభుత్వ ఆశయం అన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అజయ్ జైన్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలకు నివేసనా స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం 70 వేల ఎకరాల భూమిని రూ. 55 వేల కోట్ల రూపాయలతో సేకరించిందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 22 లక్షల ఇల్లు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణానికి రూ. 45 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇప్పటికి రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల, 43 వేల ఇళ్ళ నిర్మాణం పూర్తయ్యాయని చెప్పారు. సుమారు 14 లక్షల గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాల కోసం 34 వేల కోట్లు కేటాయించమన్నారు. ప్రస్తుత కాలనీలో ఎస్టీలకు నిర్మించిన గృహాలకు ప్రభుత్వం రూ.1,80,000 మంజూరు చెయ్యగా , 25 పైసలు వడ్డీతో రూ. 35వేల రూపాయలు ఆర్థిక సహాయం లబ్ధిదారులకు అందించినట్లు చెప్పారు. వీటితోపాటుగా ఉచిత ఇసుక, ఇనుము, సిమెంటు సబ్సిడీ రేట్లు అందించడంతో మొత్తం యూనిట్ ఖరీదు రూ. 2 లక్షల 75 వేల రూపాయలు ప్రభుత్వం పేదల గృహ నిర్మాణానికి ఖర్చు చేసిందని తెలిపారు. పట్టణానికి సమీపంలో అతి పెద్ద కాలనీ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అట్టడుగు వర్గాల అభివృద్ధి కొరకు గ్రామ పునర్నిర్మాణ సంస్థ ద్వారా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఇస్తున్న స్థిరాస్తిని ప్రజలు సక్రమంగా కాపాడుకుని జగనన్న కలలు సాకారం చేయాలని సూచించారు. మెరుగైన సమాజం కొరకు రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీల పేరిట వాళ్లకు ఊళ్ళ నిర్మించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టీనా, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు,జిల్లా జాయింట్ కలెక్టర్ దామకూరి శ్రీధర్ మున్సిపల్ కమిషనర్ విజయ సారధి, విఆర్ఓ సంస్థ డైరెక్టర్ వేళాంగిణి రాజు కొలగాని హౌసింగ్ డీఈ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నూర్‌బాషా సింహగర్జన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : ఈ నెల 29న గుంటూరు ఆంధ్ర ముస్లిం కళాశా లలో జరిగే నూర్‌బాషా సింహ గర్జన భారీ బహి రంగ సభను జయప్రద చేయాలని సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫరీద్ పిలుపునిచ్చారు. పట్ట ణంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం గర్జన గోడప్రతులను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూర్‌బాషా ముస్లింలు 20 లక్షల మంది ఉన్నారని నేటి వరకు చట్టసభల్లో ప్రాధా న్యత కల్పించకపోవటం విచారకరం అన్నారు. రాష్ట్రంలో అతి తక్కువ జనాభా ఉన్న కొన్ని వర్గాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ నూర్ బాషాలను పూర్తిగా విస్మరిస్తున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో నూర్ బాషా దూదేకులకు చట్టసభల్లో ప్రాధన్యత ఇచ్చే పార్టీలకు మద్దతు ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అందరినీ జాగృతి చేసి అల్టిమేటం జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు నాగూర్‌వలి, విశ్రాంత తహశీల్దారు ఎన్.సిద్దయ్య, ఉపాధ్యాయులు సుభానీ, ట్రెజరర్ మీరావలి, మండల అధ్యక్షులు సిద్దయ్య, షేక్ మహబూబ్ సుభానీ, షేక్ నాగూర్‌వలి, షేక్ బాజీ, బాబావలి తదితరులున్నారు.

ఆరోగ్య సురక్షలో మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజ లకు వైద్య సేవలు అందుతున్నాయని నియోజక వర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. మండలంలోని రామకృష్ణా పురం సచివాలయం-2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరమైన వారికి కార్పొరేట్ వైద్యాన్ని ఖర్చు లేకుండా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కే నేతాజీ, కార్యదర్శి కిరణ్ కుమార్, శివ పార్వతి, గవిని శ్రీనివా సరావు, ఆసాది అంకాలరెడ్డి, కావూరి రమణారెడ్డి, మండా సత్యం, గుంటూరు వేంకట సుబ్బారావు, నాదెండ్ల కోటేశ్వరరావు, దివి జయరాం, పసుపులేటి కోటయ్య, దుర్గా, బుర్ల సాంబశివరావు, జాన్సన్, వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాలబాట.. బాలలకు వరం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాలబాట కార్య క్రమం బాలలకు వరం లాంటిదని కార్డ్స్ స్వ చ్ఛంద సేవా సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఏ సాంబ శివరావు తెలిపారు. ఈ సందర్భంగా మట్లాడుతూ పట్టణ పరిధిలోని 33 వార్డు హైయర్‌నగర్ లోని కార్డ్స్ స్వచ్ఛంద సంస్థ కార్యలయంలో పని చేయుచున్న 32 మంది కార్యకర్తలకు నిత్యావసర సరుకులను సాంబశివరావు అందజేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పెరటి తోటల పెంపకం, కూరగాయలు పండించే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జోగి రాజేశ్వరి, ఏసీఓ పి.అనూష, ఏసీఓ మరియమ్మ, కర్లపాలెం డిడి సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని పెనుమూడి రోడ్డులోని నబీసా సౌండ్స్‌లో డిజె బాక్సుల అపహరణ కేసులో ముద్దాయిని అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ నజీర్ బేగ్ తెలిపారు. పోలీసుల సమాచారం మేరకు సెప్టెంబర్ 28 వ తేదీన అర్ధరాత్రి పట్టణంలోని పెనుమూడి రోడ్‌లో ఉన్న నబీసా సౌండ్స్ షాప్ ముందు పెట్టిన డీజే బాక్సులు ఆంప్లీ ఫైర్లు అపహరణకు గురైనట్లు చెప్పారు. వాటి విలువ సుమారు రూ.3,50,000 విలువ ఉంటుందని చెప్పారు. షేక్ నబీసా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.దర్యాప్తు లో బాగముగా గురువారం, భట్టిప్రోలు మండలం వెల్లటూరు సెంటర్ లో సిఐ నజీర్ బేగ్, సిబ్బంది ఆరికాటి మహేష్ ను అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. ముద్దాయి చీరాల మండలం ఈపురుపాలెంకు చెందిన అరికాటి మహేష్‌గా నిర్ధారించినట్లు తెలిపారు. ముద్దాయి దొంగిలించిన సొత్తును స్వాధీన పరుచుకున్నామని సీఐ తెలిపారు. ఈ కేసులో రెండవ ముద్దాయి సలగల సుదీర్ పరారీలో ఉన్నాడని త్వరలోనే అరెస్ట్ చేస్తామని తెలిపారు. ముద్దాయి మహేష్‌ను రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

వాలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని వివిధ గ్రామాల సచివాలయంల పరిధిలో ఖాళీగా ఉన్న 6 వాలంటీర్ పోస్టుల భర్తీకి ఎంపీ డీఓ కే నేతాజీ నోటిఫికేషన్ విడుదల చేశారు. రామకృష్ణాపురం - 1 పరిధిలో ఎస్సీ మహిళ 1, బీసీ జనరల్ 1, విజయనగర్ కాలనీ ఎస్సీ జనరల్ 1, గవినివారి పాలెం - 2 బీసీ జనరల్ 1, చీరాల నగర్ - జనరల్ మహిళ 1, దేవాంగపురి-1 ఎస్సీ జనరల్ 1, మొత్తం ఆరు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. చీరాల మండల శాశ్వత నివాసులైన 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగిఉండి 10 వ తరగతి ఉత్తీర్ణులై నవారు ఆన్ లైన్లో ఈ నెల 21 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవా లన్నారు. అర్హులైన వారికి ఈ నెల 26, 27 తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహించి, ఎంపిక కాబడిన వారికి ఇంటి మేషన్ లెటర్లను 30 వ తేదీ ఇచ్చి 31 వ తేదీకి నియామకాలు పూర్తి చేస్తామన్నారు.

హత్య కేసులో ముద్దాయి నిర్దోషి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : హత్య కేసులో ముద్దాయిగా అండర్ ట్రైల్ ఖైదీగా ఉన్న కంచర్ల శశి కుమార్‌ను నిర్దోషిగా పరిగణించి రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి తమ్మినేని వెంకటేశ్వర్లు తీర్పు వెలువరించారు వివరాల్లోకెళ్తే 2020 సంవత్సరంలో స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన నేరం సెక్షన్ 143 -2020 అప్పటి ఎస్సై పి.వాసు దర్యాప్తులో భాగంగా కేసు నమోదు చేసి నిందితులు కంచర్ల శశికుమార్, మేకల ప్రేమ్ కుమార్‌లను రిమాండ్ చేశారు వారిపై 302 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేశారు.

ముద్దాయిల్లో ప్రేమ్ కుమార్ మరణించగా బెయిల్‌పై ఉన్న శశి కుమార్ ను నాన్ బెయిలబుల్ వారంటీ ఇచ్చి రిమాండ్‌కు పంపడం జరిగింది. రిమాండ్‌లో ఉన్న ఖైదీని అండర్ ట్రైల్ నిర్వహించి సదరు ముద్దాయి తరుపున లాయర్ కర్ర ప్రతాప్ వాదనలు వినిపించగా ఏపీపీ పిబిఎస్ శర్మ వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్నపిమ్మట ముద్దాయిని నిర్దోషిగా న్యాయమూర్తి నిర్ణయించి విడుదల చేశారు.

బీసీల ఆర్థికాభివృద్ధే జగనన్న చేదోడు లక్ష్యం: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : నిరుపేదలైన బీసీలంతా ఆర్థి కంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో జగనన్న చేదోడు పథకాన్ని ప్రభుత్వం సమర్ధంగా అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జగనన్న చేదోడు పథకం నాలుగో విడత ఆర్థిక సహాయం కింద నగదు పంపిణీ స్థానిక కలెక్టరేట్‌లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ మార్కెటింగ్ శాఖ సలహాదారులు బత్తుల బ్రహ్మానందరెడ్డితో కలసి లబ్ధిదారులకు చెక్కు రూపంలో నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ముందు కు సాగాలని తెలిపారు. జగనన్న చేదోడు పథకం కింద జిల్లాలో 9,938 మంది లబ్ధిదారులకు రూ.9.93 కోట్ల నగదును ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేసిందన్నారు. పేదలకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా, అన్నింటిలోనూ అండగా నిలుస్తోందన్నారు. బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. సంప్రదాయ కులవృత్తుల్లో జీవనం సాగిస్తున్న వారి ఆర్థిక వెసులుబాటు కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా మహిళల సాధికారత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. అర్హతలే ప్రామాణికంగా గుర్తించి అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తోందన్నారు. జిల్లాలోని లబ్ధిదారులు పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని అభివృద్ధి వైపు సాగాలని ఆయన సూచించారు. గతేడాది ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని ఎలా వినియోగించుకున్నారంటూ పలువురు లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ నాయూ నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కె.ఏడుకొండలు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి బి.అర్జునరావు, బీసీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఈవో చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్

విశాలాంధ్ర - బాపట్ల : ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టరేట్ లో శుక్రవారం ఉదయం12 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. వినతిపత్రాల ద్వారా తమ సమస్యలు నేరుగా విన్నవించుకునే అవకాశం కల్పించామన్నారు. ఉద్యోగులు ఎవరైనా ధైర్యంగా తమ సమస్యలు విన్నవించుకోవచ్చన్నారు. గ్రీవెన్స్ సెల్ కు వెళ్లదలచిన ఉద్యోగులకు అనుమతులు ఇవ్వాలని, వారిని ఆటంక పరచరాదని అన్ని శాఖల జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. జిల్లా అధికారులంతా అందుబాటులో ఉండాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగుల కొరకు నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ను ఉద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం తప్పనిసరిగా కలెక్టరేట్ లో నిర్వహిస్తామన్నారు. వచ్చిన ప్రతి అర్జీని ప్రత్యేక పోర్టల్ లో నిక్షిప్తం చేసి వారికి తక్షణమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

కుటుంబాలను పరామర్శించిన గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : అద్దంకి నియోజకవర్గ పరిధిలోని పలు కుటుంబాలను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. బల్లికురవ మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన చల్లగుండ్ల సుబ్బారావు ఇటీవల మృతి చెందాగా గురువారం సుబ్బారావు దశదినకర్మకు గొట్టిపాటి హాజరై సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యుల పరామర్శించారు.సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం గ్రామంలో గోరంట్ల శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చేతికి శస్త్రచికిత్స చేయించుకోగా వారిని పరామర్శించారు.అదే గ్రామంలో బొబ్బల సుబ్బారావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సుబ్బారావు మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు.పత్తేపురం గ్రామంలో పెట్లూరి శివయ్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అదే గ్రామంలో అబ్బూరి రామాంజనేయులు రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్తితి గురించి అడిగి తెలుసుకున్నారు.కొరిశపాడు మండలం కుర్రవానిపాలెం గ్రామంలో నాదెండ్ల హరిబాబు దశదిన కార్యక్రమానికి హాజరై హరిబాబు చిత్రపటానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.జె పంగులూరు మండలం జాగర్లమూడివారిపాలెం గ్రామంలో జాగర్లమూడి వెంకట సుబ్బారావు నిర్యాణమునకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు.గొట్టిపాటి వెంట ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలున్నారు.

నకిలీ డాక్టర్ కాదు.. ఎంబీబీఎస్..

చైనాలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన డా॥ఫణి కుమార్.. ఐకాన్‌లో డ్యూటీ డాక్టర్

విశాలాంధ్ర-చీరాల: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు సరికాదని అసలేం జరిగిందో తెలియకుండా, ఏకపక్షంగా ఒక వ్యక్తి వ్యక్తిత్వాన్ని కించపరచడం సరికాదని ఫణి కుమార్ నకిలీ డాక్టర్ కాదు ఎంబీబీఎస్ డాక్టరని ఐకాన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ కొండలరావు అన్నారు. గురువారం చీరాల ఐకాన్ హాస్పిటల్ ఆవరణలో సురక్షలో జరిగిన నకిలీ డాక్టర్ ప్రచారంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొండలరావు మాట్లాడుతూ జగనన్న సురక్ష ఒక ప్రభుత్వ కార్యక్రమమని ప్రభుత్వ పథకానికి వాలంటీర్‌గా సేవలు అందించేందుకు ఐకాన్ హాస్పిటల్ ముందంజలో ఉందని అన్నారు. బుధవారం రోజు వారిగా సురక్ష కార్యక్రమంలో సేవలు అందించేందుకు వెళ్లగా హాస్పిటల్‌లో ఎమర్జెన్సీ కేసు విషయమై పది నిమిషాలలో వస్తానని చెప్పి వెళ్లానని, రోగులు ఇబ్బందులు పడడంతో మా హాస్పిటల్‌లో డ్యూటీ డాక్టర్‌గా పనిచేసే ఉమ్మడి ఫణి కుమార్ రోగులను పరీక్షించారని అన్నారు. వెంటనే నేను వచ్చి కార్యక్రమంలో జాయిన్ అయ్యానని అప్పటికే ఎవరో వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసారని అన్నారు. గురువారం కలెక్టర్, జిల్లా వైద్యాధికారిని విచారణలో భాగంగా డాక్టర్ ఫణి కుమార్ సర్టిఫికెట్లు అందజేసామని, డాక్టర్ ఫణి కుమార్ చైనాలో ఎంబీబీఎస్ పూర్తి చేసారని సర్టిఫికెట్‌లు చూపించారు. సురక్ష కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ కొండలరావు పేరుకు బదులు ఫణి కుమార్ పేరు తప్పుగా టైప్ చేయడంతో పొరపాటు జరిగిందని ఫణి కుమార్ ఎంబీబీఎస్ పూర్తి చేసారని ప్రాక్టీస్ కోసం ఐకాన్ హాస్పిటల్‌లో డ్యూటీ డాక్టర్‌గా పనిచేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో నకిలీ డాక్టర్, కంపౌండర్ అనే చెడు ప్రచారాలు ఆపాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఫణి కుమార్ పాల్గొని తన ఎంబీబీఎస్ సర్టిఫికెట్‌లు చూపిస్తూ నేను చైనాలో ఎంబీబీఎస్ పూర్తి చేశానని, వివరణ అడిగితే బాగుండేదని కంపౌండర్ అంటుంటే బాధగా ఉందని ఇకనైనా ఈ ప్రచారం ఆపాలని కోరారు.

ప్రభుత్వ అసమర్ధత వల్లే రైతాంగానికి ఇక్కట్లు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మార్టూరు : వర్షాలు కురువక సాగునీరు అందక పంటలు ఎండిపోతున్న దుస్థితి ఆవేదన కలిగిస్తోందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో ఏలూరి మాట్లాడుతూ నీటి విడుదల ప్రణాళికలలో ప్రభుత్వ అసమర్ధతే ప్రస్తుత సంక్షోభానికి కారణంగా ఉందన్నారు. చంద్రబాబు దార్శనికత మరోసారి నిరూపితమైందని ఎంతో ముందుచూపుతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేసి కృష్ణా డెల్టాలో 12.5 లక్షల ఎకరాల ఆయకట్టును సస్యశామలం చేసిన ఘనత గత టీడీపీ ప్రభుత్వానిదన్నారు. నాడు దండగ అని విమర్శించిన పట్టిసీమే నేడు దిక్కయిందన్నారు. కృష్ణా నదిలో తగి నంత నీరు లేదని తెలిసినా సీఎం వైఎస్ జగన్ ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచే పట్టిసీమ నీటిని ప్రకాశం బ్యారే జ్‌కు తరలించి ప్రణాళిక బద్ధంగా కాలువలకు నీటిని విడుదల చేసి ఉంటే ప్రస్తుతం దుస్థితి వచ్చేది కాదన్నారు. కొమ్మమూరు కెనాల్ కింద 2.63 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా మొత్తం కృష్ణా పశ్చిమ డెల్టాలో 5.71 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. కొమ్మమూరు కెనాల్ పూర్తి ప్రవాహ నీటి సామర్థ్యం 3,500 క్యూసెక్కులు సీజన్లో ఏ ఒక్కరోజు కూడా పూర్తి సామర్థ్యంతో నీరు విడుదల చేయలేదన్నారు. చివరి ఆయకట్టు ప్రాంతమైన పర్చూరు, చీరాల నియోజకవర్గాల్లో వరి నాట్లు పూర్తిగా ఇంకా వేయలేదని వరిసాగు చేసిన లక్షల ఎకరాలు సాగునీరు అందక ఎండిపోతు రైతు కన్నీరు పెడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సాగునీటికి గడ్డు పరిస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా సాగు నీటి కాలువలను పట్టించుకోకపోగా, కనీస మరమ్మతులు కూడా చేపట్టలేదన్నారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నందున జిల్లాలో మెట్ట భూములు ఎక్కువగా ఉన్న పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో రైతులు పంటలు సాగు చేయలేక గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. వ్యవసాయ కూలీలు వలసపోకుండా ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాల ఉత్పత్తిపై ప్రభావం పడకుండా పశువులకు గ్రాసం ఉచితంగా పంపిణీ చేయాలని శ్రీశైలం, సాగర్ జలాశయాల డెడ్ స్టోరేజీ నుంచీ నీటిని కృష్ణా డెల్టాకు విడుదల చేసి లక్షల ఎకరాల్లో పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యసేవలు : కోన

విశాలాంధ్ర - బాపట్ల : కార్పొరేట్ వైద్యంకు ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలు తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్మో హన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మండలంలోని ఈతేరు సచివాలయం పరిధిలోని మర్రిపూడి, చుండూరుపల్లి గ్రామాల్లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో ఎమ్మెల్యే కోన గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లకు గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో ప్రజల నుండి సైతం విశేష స్పందన వస్తోందన్నారు. దేశ చరిత్రలోనే ఎక్కడా, ఎన్నడూ లేని విధంగా మన రాష్ట్రంలో సీఎం జగన్ ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చారని చెప్పారు. నాడు- నేడు ద్వారా విద్య, వైద్య రంగాలను కార్పొరేట్ కు ధీటుగా అభివృద్ధి చేశారన్నారు. గతంలో దివంగత సీఎం వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీని తీసుకువచ్చి దాదాపు 1000 జబ్బులకు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఉచితంగా వైద్యం అందిస్తే, ఆయన తనయుడు సీఎం జగన్ 3500 పైగా జబ్బులను ఆరోగ్యశ్రీ లోకి తీసుకు వచ్చారని గుర్తు చేశారు. వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, అర్బన్ హెల్త్ సెంటర్ లు ఏర్పాటు చేసి కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ల ద్వారా వివిధ రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా అవసరమైన ఆరోగ్యశ్రీ రెఫరల్ హాస్పిటల్స్‌లో కూడా ఉచిత వైద్యం అందిస్తారని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, వడ్డిముక్కల డేవిడ్, చల్లా రామయ్య, కొనతం బ్రంహ్మానందరెడ్డి, గేరా అంకినీడు ప్రసాద్, మల్లెల రమేష్ తదితరులున్నారు.

మత్స్య సాగుబడి ఎంతో ఉపయోగకరం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మత్స్య సాగుబడి కార్యక్రమం ఆక్వా రైతులకు ఎంతో ఉపయోగకరమని గ్రామ మత్స్య సహాయ కులు శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అముదాలపల్లి గ్రామంలోని బెల్లంకొండ శ్రీనివాసరావు రొయ్యల చెరువుల వద్ద గురువారం ఫీడ్ మేనేజ్మెంట్ గురించి మత్స్య సాగుబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామూలుగా రైతులు చెరువులో రొయ్యలకు రోజుకు మూడు లేదా నాలుగు సార్లు ఫీడ్ ఇస్తారని దానికి బదులుగా రోజుకు ఆరు సార్లు ఫీడ్ ఇవ్వడం వల్ల రొయ్య యొక్క మెటబాలిజం పెరిగి పోషకాలు బాగా అందుతాయని, తద్వారా రొయ్యలు చాలా త్వరగా కౌంట్ కి వస్తాయని తెలిపారు.నిషేధిత యాంటిబయాటిక్స్ వాడకూడదన్నారు.అప్సడ చట్టం 2020 ద్వారా రైతులందరూ ఖచ్చితంగా లైసెన్స్ తీసుకోవాలని లేదంటే రూ.10 వేలు జరిమానా విధిస్తారని చెప్పారు.డొమెస్టిక్ మార్కెటింగ్ ద్వారా ఫిష్ ఆంధ్రా షాపులకు సబ్సిడీతో అందజేస్తున్నారని, కెసీసీ లోన్ల ద్వారా రైతులకు రూ.50 వేలు నుంచి రూ.2 లక్షల వరకు నగదు సహాయంను ప్రభుత్వం అందిస్తుందన్నారు.ప్రకృతి విపత్తులు ఏర్పడి రైతుకు నష్టం సంభవించిన యెడల ఆక్వా ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా రైతుకు పరిహారం అందేలా ఇన్సూరెన్స్ పాలసీ ఉందని చెప్పారు.వాటర్ క్వాలిటీ చక్కగా మెయింటైన్ చేయడానికి అవసరమైన మెళకువలు, సీసనల్ వ్యాధులు గురించి ఇతర మెళు కువలు రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆక్వా రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి వీల్‌చైర్ పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆశయంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టాలని శాసనసభ్యులు కోనా రఘుపతి తెలిపారు. ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ ఈతేరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య పరిక్షలు నిర్వహించి ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణం కొరకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వికలాంగురాలు కట్టా నాగేంద్రమ్మ వీల్ ఛైర్ లేక ఇబ్బందులు పడుతున్న సమస్యను ఎమ్మెల్యే కోన రఘుపతి కి తెలిపారు. వెంటనే కోన రఘుపతి వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు చల్ల రామయ్య చేతుల మీదగా నాగేంద్రమ్మకు వీల్‌చైర్ అందజేశారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ మన ఎమ్మెల్యే కోన రఘుపతి సహకారంతో ఇప్పటికీ అర్హులైన దివ్యాంగులకు ఎందరికో ట్రై సైకిళ్ళు, వీల్ ఛైర్‌లు, సంక కర్రలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈతేరు గ్రామ సచివాలయ కన్వీనర్‌లు కొణతం బ్రహ్మానందరెడ్డి, గేరా అంకినీడు ప్రసాద్, ఎంపీటీసీ మల్లెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయాలకు పని భద్రత కల్పించాలి

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల ఆయాలకు ఇచ్చే గౌరవ వేతనాన్ని సక్రమంగా అందించాలని ప్రభుత్వ పాఠశాల ఆయాల సంఘం గౌరవ అధ్యక్షుడు అచ్యుతుని బాబురావు అన్నారు.చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాల ఆయాలకు ఇచ్చే గౌరవ వేతనం 6000 నుంచి,11500లకు పెంచాలని విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అచ్యుతుని బాబురావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం జీవో నంబర్108 ప్రకారం ఆయాలకు జీతం పెంచి సక్రమంగా అందించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాల ఆయాలు సంఘటితంగా ఉండి, తమ హక్కుల కోసం పోరాడాలన్నారు.జీత భత్యాల కోసం సంఘటితంగా ఉండి పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల ఆయాలు 22 వ తేదీ జరిగే సర్వ సభ్య సమావేశానికి సకాలంలో హాజరవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ జిల్లా అధ్యక్షుడు బత్తుల శామ్యూల్, చీరాల కార్యదర్శి జె భారతి తదితరులు పాల్గొన్నారు.